# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

తేది : 28-01-2026 సమయం : 1.20 గంటలు

## ముఖ్యాంశాలు

1. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో మంత్రి వర్గ సమావేశం కొనసాగుతోంది.**
2. **విశాఖలో జరుగుతున్న 9వ జాతీయ స్థాయి కరెక్షనల్ అడ్మినిస్ట్రేటర్ల సదస్సులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ రోజు పాల్గొన్నారు.**
3. **భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ విమానయన రంగంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుందని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు.**
4. **ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 480.87 కోట్ల రూపాయల నిధులను రాష్ట్రానికి మంజూరు చేసిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు.**
5. **రాజధాని గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు.**

---------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో మంత్రి వర్గ సమావేశం కొనసాగుతోంది. సమావేశం ప్రారంభంలో విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతిపై మంత్రి వర్గం సంతాపం వ్యక్తం చేసింది. అనంతరం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీల ఖరారు, కొత్త పెట్టుబడులు, భూ కేటాయింపులపై ముఖ్యమంత్రి చర్చిస్తున్నారు. అలాగే ఇటీవల దావోస్ పర్యటనలో కుదిరిన ఒప్పందాలు, పెట్టుబడుల అమలుపై ముఖ్యమంత్రి చర్చించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

-----------------------

విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 9వ జాతీయ స్థాయి కరెక్షనల్ అడ్మినిస్ట్రేటర్ల సదస్సులో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారాగారాల్లో ఖైదీలు తయారుచేసిన వస్తువుల స్టాల్ ను కేంద్ర మంత్రి సందర్శించారు. అనంతరం "అమృత కాలంలో మానవీయ, సంస్కరణాత్మక పరిపాలన దిశగా" అనే అంశంపై కేంద్ర మంత్రి ప్రసంగించారు. ఖైదీల జీవన పరిస్థితులను మెరుగుపరచడం, సాంకేతికతతో భద్రతను బలోపేతం చేయడం వంటి అంశాలతో దేశంలో జైళ్ల ఆధునీకరణ చేపడ్తున్నామని బండి సంజయ్ పేర్కొంటూ,

వాయిస్..30 సెకన్లు

ఈ రోజు, రేపు రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో జైళ్ల శాఖలో సంస్కరణలు భవిష్యత్ కార్యాచరణవంటి తదితర అంశాలపై చర్చలు జరగనున్నాయి.

-----------------------

ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఈ రోజు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో సమావేశంకానున్నారు. ఈ సందర్భంగా పలు అపరిష్కృత ప్రాజెక్ట్ ల అంశాలతోపాటు, రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై చర్చించనున్నారని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

-----------------------

భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ విమానయన రంగంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుందని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో నిర్వహిస్తున్న "వింగ్స్ ఇండియా - 2026" ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి ఈరోజు మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ తరపున ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం విమానాశ్రయ అభివృద్ధి సంస్థ స్టాల్ ను ప్రారంభించి ఆంధ్రప్రదేశ్ విమానయన రంగంలో ఉన్న అవకాశాలను మంత్రి వివరించారు.

-----------------------

దేశానికి కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధిలో జాప్యానికి కారణమయ్యే సమస్యలను పరిష్కరించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న Pro-Active Governance and Timely Implementation- ప్రగతి సమావేశాలు దోహదపడ్డాయి. ఇందులో చకేరి - అలహాబాద్ 6 లైన్ల రహదారి ప్రాజెక్టు ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని జాతీయ రహదారి NH-19లో భాగమైన చకేరి - అలహాబాద్ రహదారి 6 లైన్లుగా విస్తరించడం జాతీయ రవాణా కారిడార్‌లలో అతి ముఖ్యమైన ఈ ప్రాజెక్ట్, ఫతేపూర్, కౌశాంబి వంటి జిల్లాలను కాన్పూర్, ప్రయాగ్‌రాజ్ వంటి ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య తీర్థయాత్ర కేంద్రాలను కలుపుతుంది. ఈ ప్రాజెక్టును కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ మార్చి 2017లో మంజూరు చేసింది. చట్టబద్ధమైన అనుమతులు వంటి సవాళ్లతో జాప్యమైన ఈ ప్రాజెక్ట్ కు ఉన్న జాతీయ ప్రాముఖ్యతను గుర్తించి, జూలై 2019న ప్రగతి యంత్రాంగం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమీక్షించారు. అడ్డంకులను పరిష్కరించడమే, లక్ష్యంగా ఆదేశాలను జారీ చేయడంతో ఈ ప్రాజెక్టు ఆగస్టు 2024న ప్రారంభమైంది. ప్రగతి పర్యవేక్షణ సంక్లిష్ట మౌలిక సదుపాయాలను ఎలా పరిష్కరిస్తుందో తెలియజేసింది.

-----------------------

అన్నమయ్య జిల్లా కేంద్రం మారడంతో రాయచోటి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుకోవాలని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ఈ రోజు కలిసి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్ విలువలను పెంచడం జరిగిందని, జిల్లా కేంద్రం మారినప్పటికీ అదే విలువలు కొనసాగడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో, రాయచోటి పరిధిలో రిజిస్ట్రేషన్ ఛార్జీలను తగ్గించడంతో పాటు, వచ్చే నెల నుంచి ప్రతిపాదిత మార్కెట్ విలువ పెంపును నిలిపివేయాలని కోరారు.

-----------------------

2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం కింద 480.87 కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిందని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక పనులు వేగంగా, చేపట్టేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మౌలిక వసతులను బలోపేతం చేస్తూ, గ్రామస్థాయి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.

-----------------------

రాజధాని గ్రామాల్లో జరీబు, జరీబేతర గ్రామకంఠాల భూ సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామంలో నిర్వహించిన గ్రామ

సభలో స్థానిక శాసనసభ్యులు శ్రావణ్ కుమార్ తో కలిసి మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్..30 సెకన్లు

-----------------------

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలో జరుగుతున్న శంబర పోలమాంబ ఉత్సవాల్లో భాగంగా నిన్న సాయంత్రం సిరిమానోత్సవాన్ని నిర్వహించారు.సిరిమాను సందర్భంగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ 28 సెకన్లు

-----------------------

ఇంటర్నేషనల్ డేటా ప్రైవసీ డే - అంతర్జాతీయ సమాచార గోప్యతా దినోత్సవాన్ని ఈరోజు నిర్వహిస్తున్నారు.2006లో డేటా రక్షణపై ప్రపంచంలోనే మొట్టమొదటి చట్టబద్ధమైన అంతర్జాతీయ ఒప్పందంపై ఐరోపా కౌన్సిల్ సంతకం చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా జనవరి 28ని డేటా గోప్యతా దినోత్సవంగా పాటిస్తున్నారు. డిజిటల్ యుగంలో వ్యక్తిగత సమాచారం, గోప్యత రక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ దినోత్సవ నిర్వహణలో ముఖ్యోద్దేశం.

= = = = = = = = = = = = = = = = = = =